# సంఖ్యా కాండము 14వ అధ్యాయము

## ఇశ్రాయేలీయుల సణుగుడు, తిరుగుబాటు.

1 అప్పుడు ఆ సర్వసమాజము ఎలుగెత్తి కేకలు వేసెను; ప్రజలు ఆ రాత్రి యెలుగెత్తి యేడ్చిరి. 2 మరియు ఇశ్రాయేలీయులందరు మోషే అహరోనులపైని సణుగుకొనిరి. 3 ఆ సర్వసమాజము – అయ్యో ఐగుప్తులో మేమేల చావలేదు? ఈ అరణ్యమందు మేమేల చావలేదు? మేము కత్తివాత పడునట్లు యెహోవా మమ్మును ఈ దేశములోనికి ఏల తీసికొని వచ్చెను? మా భార్యలు మా పిల్లలు కొల్లపోవుదురు; తిరిగి ఐగుప్తుకు వెళ్లుట మాకు మేలుకాదా? అని వారితో అనిరి. 4 వారు – మనము నాయకుని ఒకని నియమించుకొని ఐగుప్తునకు తిరిగి వెళ్లుదుమని ఒకనితో ఒకడు చెప్పుకొనగా 5 మోషే అహరోనులు ఇశ్రాయేలీయుల సర్వసమాజ సంఘము ఎదుట సాగిలపడిరి. 6 అప్పుడు దేశమును సంచరించి చూచినవారిలోనుండిన నూను కుమారుడగు యెహోషువయు యెఫున్నె కుమారుడగు కాలేబును బట్టలు చింపుకొని 7 ఇశ్రాయేలీయులు సర్వసమాజముతో – మేము సంచరించి చూచిన దేశము మిక్కిలి మంచి దేశము. 8 యెహోవా మనయందు ఆనందించిన యెడల ఆ దేశములో మనలను చేర్చి దానిని మనకిచ్చును; అది పాలు తేనెలు ప్రవహించు దేశము. 9 మెట్టుకు మీరు యెహోవామీద తిరుగబడకుడి, ఆ దేశప్రజలకు భయపడకుడి, వారు మనకు ఆహారమగుదురు, వారి నీడ వారి మీదనుండి తొలిగిపోయెను. యెహోవా మనకు తోడైయున్నాడు, వారికి భయపడకుడనిరి. ఆ సర్వసమాజము వారిని రాళ్లతో కొట్టి చంపవలెననగా 10 ప్రత్యక్షపు గుడారములో యెహోవా మహిమ ఇశ్రాయేలీయుల కందరికి కనబడెను.

**Numbers 14** : ***The people murmur at the account of the spies. Joshua and Caleb labour to still the people.*** 14:1 And all the congregation lifted up their voice, and cried; and the people wept that night. 14:2 And all the children of Israel murmured against Moses and against Aaron: and the whole congregation said unto them, Would God that we had died in the land of Egypt! or would God we had died in this wilderness! 14:3 And wherefore hath the LORD brought us unto this land, to fall by the sword, that our wives and our children should be a prey? were it not better for us to return into Egypt? 14:4 And they said one to another, Let us make a captain, and let us return into Egypt. 14:5 Then Moses and Aaron fell on their faces before all the assembly of the congregation of the children of Israel. 14:6 And Joshua the son of Nun, and Caleb the son of Jephunneh, *which were* of them that searched the land, rent their clothes: 14:7 And they spake unto all the company of the children of Israel, saying, The land, which we passed through to search it, *is* an exceeding good land. 14:8 If the LORD delight in us, then he will bring us into this land, and give it us; a land which floweth with milk and honey. 14:9 Only rebel not ye against the LORD, neither fear ye the people of the land; for they *are* bread for us: their defence is departed from them, and the LORD *is* with us: fear them not. 14:10 But all the congregation bade stone them with stones. And the glory of the LORD appeared in the tabernacle of the congregation before all the children of Israel. 14:11 And the LORD said unto Moses, How long will this people provoke me? and how long will it be ere they believe me, for all the signs which I have shewed among them? 14:12 I will smite them with the pestilence, and disinherit them, and will make of thee a greater nation and mightier than they.

## బెదిరింపుల మధ్యవర్తిత్వము

11 యెహోవా – ఎన్నాళ్లవరకు ఈ ప్రజలు నన్ను ఆలక్ష్యము చేయుదురు? ఎన్నాళ్లవరకు నేను వారి మధ్యను చేసిన సూచకక్రియ లన్నిటిని చూచి నన్ను నమ్మకయుందురు? 12 నేను వారికి స్వాస్థ్యమియ్యక తెగులుచేత వారిని హతముచేసి, యీ జనముకంటె మహా బలముగల గొప్ప జనమును నీ వలన పుట్టించెదనని మోషేతో చెప్పగా 13 మోషే యెహోవాతో ఇట్లనెను – అలాగైతే ఐగుపీయులు దానిగూర్చి విందురు; నీవు నీ బలము చేత ఈ జనమును ఐగుప్తీయులలో నుండి రప్పించితివి గదా; వీరు ఈ దేశనివాసులతో ఈ సంగతి చెప్పియుందురు. 14 యెహోవా అను నీవు ఈ ప్రజల మధ్యనున్నావనియు, యెహోవా అను నీవు ముఖాముఖిగా కనబడిన వాడవనియు, నీ మేఘము వారిమీద నిలుచుచున్నదనియు, నీవు పగలు మేఘస్తంభములోను రాత్రి అగ్ని స్తంభములోను వారి ముందర నడుచున్నావనియు వారు వినియున్నారు గదా. 15 కాబట్టి నీవు ఒక్కదెబ్బతో ఈ జనులను చంపినయెడల నీ కీర్తినిగూర్చి వినిన జనములు 16 – ప్రమాణ పూర్వకముగా తాను ఈ జనులకిచ్చిన దేశమందు వారిని చేర్చుటకు శక్తిలేక యెహోవా వారిని అరణ్యములో సంహ రించెనని చెప్పుకొందురు. 17 యెహోవా దీర్ఘశాంతుడును, కృపాతిశయుడును 18 దోషమును అతిక్రమమును పరిహరించువాడును, అపరాధిని నిరపరాధిగా ఎంచక మూడు నాలుగు తరములవరకు తండ్రుల దోషమును కుమారులమీదికి తెచ్చువాడునై యున్నాడని నీవు చెప్పిన మాట చొప్పున నా ప్రభువు యొక్క బలము ఘనపరచబడునుగాక 19 ఐగుప్తులోనుండి వచ్చినది మొదలుకొని యిదివరకు నీవు ఈ ప్రజలదోషమును పరిహరించియున్నట్లు నీ కృపాతిశయమునుబట్టి ఈ ప్రజలదోషమును దయచేసి క్షమించుమనియెహోవాతో చెప్పగా

***The Divine threatenings, The intercession of Moses. (11-19)*** 14:13 And Moses said unto the LORD, Then

the Egyptians shall hear *it,* (for thou broughtest up this people in thy might from among them;) 14:14 And they will tell *it* to the
inhabitants of this land: *for* they have heard that thou LORD *art* among this people, that thou LORD art seen face to face, and
*that* thy cloud standeth over them, and *that* thou goest before them, by daytime in a pillar of a cloud, and in a pillar of fire by
night. 14:15 Now *if* thou shalt kill *all* this people as one man, then the nations which have heard the fame of thee will speak,
saying, 14:16 Because the LORD was not able to bring this people into the land which he sware unto them, therefore he hath
slain them in the wilderness. 14:17 And now, I beseech thee, let the power of my Lord be great, according as thou hast spoken,
saying, 14:18 The LORD *is* longsuffering, and of great mercy, forgiving iniquity and transgression, and by no means clearing *the
guilty,* visiting the iniquity of the fathers upon the children unto the third and fourth *generation.* 14:19 Pardon, I beseech thee, the
iniquity of this people according unto the greatness of thy mercy, and as thou hast forgiven this people, from Egypt even until
now.

## తిరుగుబాటు చేసినవారెవ్వరూ కానానుదేశమును చూడనే చూడరు;

20 యెహోవా– నీ  మాటచొప్పున నేను క్షమించియున్నాను.21అయితే నా  జీవముతోడు, భూమిఅంతయు యెహోవా మహిమతో
నిండుకొనియుండను. 22 నేను ఐగుప్తులోను అరణ్యములోను చేసిన సూచకక్రియలను నా మహిమను చూచిన యీ మనుష్యులందరు
ఈ పదిమారులు నా మాటవినక నన్ను పరిశోధించిరి.  23  కాగా వారి పితరులకు ప్రమాణపూర్వకముగా  నేనిచ్చిన దేశమును వారు
చూడనే చూడరు;  నన్ను అక్ష్యముచేసినవారిలో  ఎవరును దానిని చూడరు.  24 నా సేవకుడైన  కాలేబు మంచిమనస్సు  కలిగి  పూర్ణ
మనస్సుతో నన్ను అనుసరించిన హేతువుచేత అతడు పోయిన దేశములో అతని ప్రవేశపెట్టెదను. 25 అతని  సంతతి దాని స్వాధీనపరచు
కొనును. అమాలేకీయులును కనానీయులును ఆ లోయలో నివసించుచున్నారు. రేపు మీరు తిరిగి ఎఱ్ఱసముద్రపు మార్గముగా అరణ్యము
నకు ప్రయాణమై పొండనెను.  26 మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు  సెలవిచ్చెను 27 – నాకు విరోధముగా సణుగు
చుండు ఈ చెడ్డ సమాజమును నేనెంతవరకు సహింపవలెను?   ఇశ్రాయేలీయుల   నాకు విరోధముగా సణుగుచున్న సణుగులను విని
యున్నాను.28  నీవు వారితో – యెహోవా వాక్కు ఏదనగా  – నా జీవముతోడు; మీరు నా చెవిలో చెప్పినట్లు నేను నిశ్చయముగా మీ
యెడల చేసెదను.  29  మీ శవములు ఈ అరణ్యములోనే రాలును;   మీ లెక్క  మొత్తము చొప్పున మీలో లెక్కింపబడినవారందరు,
అనగా  ఇరువది  ఏండ్లు మొదలుకొని పైప్రాయము గలిగి నాకు విరోధముగా సణగినవారందరు రాలిపోవుదురు.30 యెఫున్నె కుమారు
డైన కాలేబును నూను కుమారుడైన  యెహోషువయు తప్ప మిమ్మును నివసింపజేయుదునని నేను ప్రమాణముచేసిన దేశమందు మీలో
ఎవరును ప్రవేశింపరు;  ఇది నిశ్చయము.  31 అయితే – వారు కొల్లపోవుదురని మీరు చెప్పిన మీ పిల్లలను నేను ఆ దేశములోపలికి
రప్పించెదను; మీరు తృణీకరించిన దేశమును వారు స్వతంత్రించుకొనెదరు; 32 అయితే మీ శవములు ఈ అరణ్యములో 33 నలుబది
ఏండ్లు తిరుగులాడుచు  మీ వ్యభిచార శిక్షను భరించెదరు.  34  మీరు ఆ దేశమును  సంచరించి చూచిన  నలుబది   దినముల లెక్క
ప్రకారము దినమునకు ఒక సంవత్సరము చొప్పున నలుబది సంవత్సరములు మీ దోషశిక్షను భరించి  నేను మిమ్మును  రోసివేసినట్లు
తెలిసికొందురు.35 ఇది యెహోవా అను నేను చెప్పినమాట; నాకు విరోధముగా కూడిన చెడ్డదగు ఈ సర్వసమాజమునకు నిశ్చయముగా
దీని చేసెదను. ఈ అరణ్యములో వారు క్షీణించిపోవుదురు; ఇక్కడనే  చనిపోవుదురు అనెను.   36  ఆ దేశమును సంచరించి చూచుటకై
మోషేచేత పంపబడి తిరిగి వచ్చి ఆ దేశమునుగూర్చి చెడ్డసమాచారము చెప్పుటవలన సర్వసమాజము   అతనిమీద సణుగునట్లు చేసిన
మనుష్యులు,   37 అనగా ఆ దేశమునుగూర్చి చెడ్డసమాచారము  చెప్పిన మనుష్యులు  యెహోవా సన్నిధిని  తెగులుచేత  చనిపోయిరి.
38  అయితే ఆ దేశమును  సంచిరించి చూచిన మనుష్యులలో నూను కుమారుడగు యెహోషువయు  యెఫున్నె కుమారుడగు కాలేబును
బ్రదికిరి. 39 మోషే ఇశ్రాయేలీయులందరితో ఆ మాటలు చెప్పగా ఆ జనులు చాలా  దుఃఖించిరి.    40 వారు ఉదయమున లేచి ఆ
కొండ కొనమీదికెక్కి – చిత్తమండి, మేము పాపము చేసినవారము, యెహోవా చెప్పిన స్థలమునకు వెళ్లుదుము అనిరి.    41 అప్పుడు
మోషే – ఇది ఏల? మీరు యెహోవా మాట  మీరుచున్నారేమి?    42 అది కొనసాగదు. యెహోవా మీ మధ్యను లేడు గనుక మీ
శత్రువుల యెదుట హతము  చేయబడుదురు; మీరు సాగిపోకుడి.43 ఏలయనగా అమాలేకీయులు కనానీయులు మీకంటె ముందుగా
అక్కడికి చేరియున్నారు; మీరు ఖడ్గముచేత కూలుదురు; మీరు యెహోవాను  అనుసరించుట మానితిరి గనుక ఇక  యెహోవా మీకు
తోడైయుండడని చెప్పెను.  44 అయితే వారు మూర్ఖించి ఆ కొండకొన కెక్కిపోయిరి;   అయినను యెహోవా నిబంధన మందసమైనను
మోషేయైనను పాళములోనుండి బయలు వెళ్లలేదు. 45 అప్పుడు ఆ కొండమీద నివాసముగానున్న అమాలేకీయులును కనానీయులును
దిగివచ్చి వారిని కొట్టి హోర్మావరకు తరిమి హతము చేసిరి.

***The murmurers forbidden to enter the promised land.*** 14:20 And the LORD said, I have pardoned according
to thy word: 14:21 But *as* truly *as* I live, all the earth shall be filled with the glory of the LORD. 14:22 Because all those men
which have seen my glory, and my miracles, which I did in Egypt and in the wilderness, and have tempted me now these ten
times, and have not hearkened to my voice; 14:23 Surely they shall not see the land which I sware unto their fathers, neither shall

any of them that provoked me see it: 14:24 But my servant Caleb, because he had another spirit with him, and hath followed me fully, him will I bring into the land whereinto he went; and his seed shall possess it. 14:25 (Now the Amalekites and the Canaanites dwelt in the valley.) To morrow turn you, and get you into the wilderness by the way of the Red sea. 14:26 And the LORD spake unto Moses and unto Aaron, saying, 14:27 How long *shall I bear with* this evil congregation, which murmur against me? I have heard the murmurings of the children of Israel, which they murmur against me. 14:28 Say unto them, *As truly as* I live, saith the LORD, as ye have spoken in mine ears, so will I do to you: 14:29 Your carcases shall fall in this wilderness; and all that were numbered of you, according to your whole number, from twenty years old and upward, which have murmured against me, 14:30 Doubtless ye shall not come into the land, *concerning* which I sware to make you dwell therein, save Caleb the son of Jephunneh, and Joshua the son of Nun. 14:31 But your little ones, which ye said should be a prey, them will I bring in, and they shall know the land which ye have despised. 14:32 But *as for* you, your carcases, they shall fall in this wilderness. 14:33 And your children shall wander in the wilderness forty years, and bear your whoredoms, until your carcases be wasted in the wilderness. 14:34 After the number of the days in which ye searched the land, *even* forty days, each day for a year, shall ye bear your iniquities, *even* forty years, and ye shall know my breach of promise. 14:35 I the LORD have said, I will surely do it unto all this evil congregation, that are gathered together against me: in this wilderness they shall be consumed, and there they shall die. 14:36 And the men, which Moses sent to search the land, who returned, and made all the congregation to murmur against him, by bringing up a slander upon the land, 14:37 Even those men that did bring up the evil report upon the land, died by the plague before the LORD. 14:38 But Joshua the son of Nun, and Caleb the son of Jephunneh, *which were* of the men that went to search the land, lived *still.* 14:39 And Moses told these sayings unto all the children of Israel: and the people mourned greatly. 14:40 And they rose up early in the morning, and gat them up into the top of the mountain, saying, Lo, we *be here,* and will go up unto the place which the LORD hath promised: for we have sinned. 14:41 And Moses said, Wherefore now do ye transgress the commandment of the LORD? but it shall not prosper. 14:42 Go not up, for the LORD *is* not among you; that ye be not smitten before your enemies. 14:43 For the Amalekites and the Canaanites *are* there before you, and ye shall fall by the sword: because ye are turned away from the LORD, therefore the LORD will not be with you. 14:44 But they presumed to go up unto the hill top: nevertheless the ark of the covenant of the LORD, and Moses, departed not out of the camp. 14:45 Then the Amalekites came down, and the Canaanites which dwelt in that hill, and smote them, and discomfited them, *even* unto Hormah.